చిన్నకథ

...ప్సిలో 'ఒ' అనే వూరు. దాని చుట్టూ ...కొండలు. ఊరికి నాలుగు వైపులా గంధపు ...చెట్టంగా పెరిగిపోయింది. చెట్లు నుదురితే ...తియ్యడానికి భారీ ఎత్తున ప్లాన్లు వేసేరు ...త్సం. అప్పుడు మంచి గంధపు పరిశుద్ధమయిన ...దేశంలో ఏయే వూళ్ళు ప్రసిద్ధి అని జాగ్రఫీ ...ల్లో ప్రశ్న వస్తే 'ఒ' ను కూడా విధిగా ...నాలి!

...ఊరు పోయే బస్సు ఎక్కి ప్రయాణంచేస్తే ...ల తరబడి అది మనల్ని ఎక్కడికి తీసుకు ...న్నదో కూడా తెలియని పరిస్థితుల్లో పడి ...రం. ఆ జీమూతాల్లాంటి అడవులు, ఒకవైపు ...పొడుగునా ఎత్తైన కొండ ఎరియలూ, ...కే వైపున దృష్టి కందని అగాధాలూ మనని ...లోకంనుంచే వేరు చేస్తున్నట్టనిపిస్తుంది. ...మ్మదే అతిపాతాళాన్ని సూచించే ఆ లోయలూ ...కు క్రిందుగా నంచరించే మేఘ మాలలూ ...న్నవు సీమల్లో లాగ కనిపిస్తూ ఉంటాయి. ...భయంకర ప్రకృతి 'సౌందర్యాన్ని' దాటిపోగా ...దవు కడవిలో చుట్టుముట్టబడిన ఆ వూరు ...వుల మధ్య కొన్ని కట్టడాలని వినిపిస్తే ...) అప్పుడే చిత్రించిన పటంలా దూరం ...ని కనిపిస్తు ంది.

...ఆడవుల మధ్య అంత ఎత్తున ప్రత్యేకించి ...ట్టుగా ఉన్నా, దానికి దిగువలో ఉన్న తక్కిన ...నిక నగరాలకేమీ తీసిపోదు. జీవిత స్థితిగతుల్లో ...న్య కుటుంబాల ఆర్థిక పరిస్థితుల జిగిబిగి ...డ కూడా కనిపిస్తు ంది. ఇళ్ళద్దెలు, ఆహార ...ములు ధరవరలూ అన్ని నగరాల్లో వలె సమాన ...యిలో తులా తూగుతూ ఉంటాయి. ఈగో ...లు కూడా అన్ని ఊళ్ళల్లో మనుష్యుల్లాగే ...పిస్తారు. సమ్రదలాలికి అంత ఎత్తున కొండ ...పై దాటి వచ్చి ఆడవుల మధ్య నివసిస్తున్నా ...ప్రకృతుల్లో విస్తారం విభేదము ఉన్నట్టు ...పించదు. వాళ్ళలో భయంకర అభిరుచు లేవీ ...ట్టుపుంచదు. వేసవికాలంలో సాయంత్రం ...గాలికి నగరవాసులు బీచికెళ్ళేటట్లే ఆవూళ్ళో ...లు గంధపు చెట్ల వైపుకి పోతారు. చీకటి ...క భయంకర ప్రకృతి ఆక్రమ తాండవం ...ంది విచ్చల విడిగా, అర్ధరాత్రి వేళ దాని ...హాలం, హోరు లాగే వినిపిస్తూ ఉంటుంది ...కా మేల్కొనే ఉన్న పురజనులకి.

భయంకర ప్రకృతికీ, సామాన్య ప్రజాజీవి ...కీ మధ్య సంగ్రామం ఎప్పుడైనా జరిగినట్టు ...పైన ఋజువు లేదనిపిస్తుంది. యుద్ధార్థు ...స్వరూపం చూడగోరే వారికి. కాని, ఆ కొండ ...రావిడే ఒక ముసలావిడ చెప్పిన ఒక విచిత్ర ...టన నే నెన్నటికీ మరచిపోలేను. ఆమె ...న సంభాషణ ఆమె ఆడిన మాటల్లోనే రాయ ...నికి, ఆ వాతావరణాన్ని చిత్రించటానికి ప్రయ ...జరుగుతుంది. అయితే ఆమెకూ, నాకూ జరి ...సంభాషణ అప్పటి వాతావరణం వ్యయంగా ...కనిపెట్టుంటే వా కీ శ్రమలేక తీరిపోయే ...కొండి.

...దేవుడా, మతికాని పోయిందేమో! ...అని నేను కొట్టిపారేసుందును,ఆ మాటలే ...మనిషినుండి, మరేవో పరిస్థితుల్లో ...ంటే.

ఆ కొండల మీదే ఉన్న గుప్తేశ్వరా యానికి ...మకొని బయలుదేరి ఒకరోజున పాలారు ...ంలో బస చేసేను. మధ్యాహ్నం భోజనంవేళ ...ుంది. పాలారు హోటళ్ళలో కూడా (సాధా ...గా ఆ హోటళ్ళలో మధ్యాహ్నం భోజనానికీ, ...తి భోజనానికీ మధ్య మూడు నాలుగు గంటలు ...తమే కనిపించదు. "భోజనం తయార్" ...బోర్డు! తిరిగి తిరిగి జాగా టిఫిన్ చేసుకొని ...పత్రం చేరేను. ముదిరిపోయిన పొట్టుఊపు ...డలోంచి వచ్చిన సత్రంలోని నున్నటి తళ్ళ ...మీద అనుభవించిన సౌఖ్యం క్షణిక మనిపించ .... కాని జీవితమంతా అలాంటివే క్షణ ...లే ఎలా ఉండునో అనిపించింది.నడుస్తున్నంత ...సేపు ఎండ ఏదో శత్రుత్వం సాధిస్తున్నట్లనిపిం ...చి, ఆ ఎండ లేదనే సత్రం గచ్చు ఆ పోయి ...ది కాదు కదా అని ఊహించుకోవటం తప్పింది ...ం. పోయిగా విశ్రమించి బయలుదేరి పరిస్థి ...తి ఉన్న మనస్సుని పైపి పెట్టుకున్న పుస్త ...కో ఒకదానొకటి తలుముకుంటూన్న ఆదరం ...కేంద్రీకరించటానికి మనస్కరించలేదు. ...మనంలో ఎండ చిత్రిస్తున్న నీడల వర్ణ ...దర్శనాన్నిచూస్తూ ధారళంగా నీవే చల్లనిగాల్లో ...చటమే గొప్పఅనుభూతి అనిపించి ఎంతో సేపు ...గే వోల్టాలు మీద చేరబడిపోయాను. ...కం పుటలని వేళ్ళతో పరిచయం చేసుకుంటూ ...లు కట్టించే వాళ్ళమీద నా క్రొక్కోళ్ళని మన్పు ...మా వచ్చింది ఆ సందర్భంలో. దేవా ...లు కట్టించే వాళ్ళ కన్న వీళ్ళు ఎంత ఉదా ..., తెలివైనవారు అనిపించింది. ఎంతమంది ...లు సంతృప్తి చెంది దీవిస్తాయి సత్రపు ...తలవి! కొందరు ఆరోపించినట్లు నిజంగా నిర్మాతల ఆత్మల్లో ఏదైనా అశాంతి ఉండి పోతే అంతమందికీ వేర్వేరు పరిస్థితుల్లో కలిగిన ఆత్మానందంతో అదంతా కొట్టుకుపోదూ అను కున్నాను.

నేను స్నానంచేసిన కొద్ది సేపట్లోనే ఒక ముస లావిడ — వయస్సు పెళ్ళి నాడింతే బాగుం టుంది —ఒక జంబుఖానా మట్టి, పెట్టితో నువో మకాం చేయ వచ్చింది. కొంచెం స్థూలంగా, పొడుగ్గా, నిగనిగలాడుతూ, గోధుమ వర్ణంలో ఉన్న శరీరచ్ఛాయా, లక్షణంగా తీర్చిదిద్దిన ముఖం, విదానమైన చిన్న కళ్ళు, నిబ్బరంగా ఉన్న పెద వులు, యింకా మంచి సౌష్టవంగానే ఉన్న అవ యవాలు, వయస్సులో ఉన్నప్పుడు ఆమె యింకా ఎంత ఆకర్షణీయంగా ఉండేదో అనిపించింది. ఇంతకుముందెప్పుడో చూసినట్టుందే అనిపించింది ఆవిడని చూడటంతోటే. 'చూసేను. జ్ఞాపకం ఉంది' అని మనస్సు నమోదుచేసేది లేదు అని తెలిపాయినా సుమారు 50 సంవత్సరాలుండవచ్చు నని చెపుతున్నాయి. తెలతెలవారుతూన్న ఆమె తల వెంట్రుకలు. మొఖం మాత్రం 'నా వయస్సింత అని చెప్తే నమ్మలేవు సుమా' అని దాపరికం చేస్తున్నట్టుంది. గంభీరతకి అలవాటు పడ్డట్టుంది మొఖం. ఏదో పెద్ద వస్తువుని పోగొట్టుకున్నట్టు కళ్ళలో కొంచెం కనిపించిపోతున్నా గొంతుకలో అధికార సూచకమైన నిండుదనం, ఆత్మీయత గోచరిస్తున్నాయి. ఆమె ఎవరితో మాట్లాడు తున్నా ఆడా,మగా భేదం మట్టుకు పాటించక ఏక వచనంలోనే, తన పిల్లలతోనే మాట్లాడుతున్నట్టు అనిపించింది.కొందరు వయస్సు మళ్ళిన వాళ్ళయినా 'నువ్వు' అని సంబోధిస్తే, 'నువ్వు' అనెయ్యాలని పిస్తుంది వెంటనే. కాని, యీవిడ నన్ను 'మీరు' అంటూ మాటలు సాగించిందంటే నేను మాటలకే తడుముకోవలసి వచ్చి ఆమాంతంగా యిరుకులో పడిపోవాలేమోఅని కొంచెం భయంసేసింది.అలాంటి పరిస్థితి ఆమె కలుగజేస్తుందనుకుంటికి ఆమె ప్రవర్తనను బట్టి అస్కారం ఏమైనా ఉంటేగా? ఆమె సహజ ధోరణిని మార్చుకోవలసినంత ప్రత్యే కత నాలో ఉందని నేను అనుకోలేదు. ఆమె జీవితపు వికరమైన విలువలని తెలుసుకున్నట్లు, తన మీద తనకు కావలసినంత విశ్వాసం ఉన్నట్లు కనిపించింది. ప్రవంచంలో తన తరగతికున్న గౌరవ స్థానాన్ని, పెద్దరికాన్ని పూర్తిగా ఉపయోగించు కుంటికి సంసిద్ధంగా ఉన్నట్టనిపించిందామె వైఖ రిని బట్టి. ఆమెతో పరిచయం చేసుకొని కాల క్షేపం చేసుకోవాలనిపించింది నాకు.

పొడుగాటి నత్రం చావిడి మీద నాకు కొద్ది పాటి దూరంలోనే జంబుఖానా మట్టి విప్పి పరుచుకొని కూచుంది తీరిగ్గా. మొఖాలు కొంత కాలం క్రితమే ఒకసారి చూసుకున్నాయి కనక కొంచెం సన్నిహితంగా మాటలాడవచ్చనిపించి, "గుప్తేశ్వరమేవిటమ్మా వెళుతున్నారు" అని అడగేను.

"లేదు నాయనా! అవునులే శివరాత్రి ముందు ఇంకెక్కడికనుకుంటారు యీ వాలకం చూసి మరీను. రామేశ్వరమే పోతున్నాను పాప పరి హారార్థం" అంది ఏకో మీటినట్లు.

అవును. నేను తప్పుగా వినలేదు. స్పష్టంగా 'పాప పరిహారార్థం'అని చెవులు విన్నమాట మెదడు అర్థంలోకి తప్పమా చేసినంతసేపైనా పట్టి ఉండదు నేను ఉక్కిరి బిక్కిరి కావటానికి. వెం టనే అప్రయత్నంగా ఆమె మొఖం మీదికి పోయింది నా దృష్టి. నంజ వెలుగులో కొద్ది క్షణాల్లో కని పించిన ఆమె ముఖ కవళికలను బట్టి ఆమె ఆలో చనలు కాని, మనస్తత్వం కాని ఏమీ అంతు చిక్క లేదు. సుమారు 50 సంవత్సరాలు గతించిన శరీరం కావలసినన్ని పాపాలు చెయ్యటానికి సరి పోయినంత కాలం కలిగి ఉందని ఒప్పుకోవటానికి అభ్యంతరం లేదనిపించింది. ఆ 'పాపం' అన్న పదానికి యితమిత్తమన్న అర్థం నేను తెల్సుకో లేకపోయినా, ఆమె మనస్సులో దానికి ఫలానా అర్థం ఉండి ఉంటుందని నే నూహించుకోవటం జరక్కపోయినా, అసుకోకుండా తటాలున ఆమె నా మాట ఉపయోగించేసరికి యించుమించు స్తబ్ధించుకుపోయినంత పనయింది. సరి, అహంతాంగా మూగబోయి "అక్కడికి నేనే అగ్ని హోత్రం లాంటివాడిని" అని ఫీల్ కావటానికి విపరీతమైన మొగమోటం ముంచుకొచ్చింది. ఆమె యిచ్చిన మహత్తర సూచనకి ప్రతిగా ఏమీ మాటలాడకుండా బిగబెట్టుకొని కూర్చోటం అలాంటి భావాన్ని మరీ ధ్రువపరుస్తుందని ఏదో ఉచితరీతిని సమాధానం చెప్పదలచుకొని తొందర తొందరగా.

"ఆ ఆ మరేం మరేం. బాగా చెప్పేరు. మనిషె పుట్టేక ప్రతిఒక్కళ్ళం ఏవేవో పాపప్పుణ్య చెయ్యక మానం. తప్పు చెయ్యడం మనిషి సహజ స్వభావంలోంచే. దాన్నే పాపం అనండి, మరే మనండి-దాన్ని సంహారం చేసుకోవాలన్న సంకల్పం రావడం ముఖ్యం. అలాంటి తప్పులు సాధ్యమయి నంతవరకూ మళ్ళా చెయ్యకుండా ఉండటానికి ప్రయత్నం చెయ్యదలచుకోవడం కావలసింది. అలాంటి మానసిక చికిత్సకి తగిన వాతావరణం రామేశ్వరం లాంటి క్షేత్రాల్లో ఉందని చాలామంది నమ్మకం...నేను కూడా పోయేవాణ్ణే రామేశ్వరం. ఈ సమయంలో స్నేహితుడనుకున్న వాడే ఒకడు నన్ను నమ్మించి మోసం చెయ్యకపోతే ఆర్థికంగా చాలా నష్టపోయేను" అన్నాను సుదీర్ఘ ఉపన్యాస ధోరణిలో కొట్టుకుపోయే అసోయుడిలాగ.

ఆమె ఛాందసప్రకృతికి నొప్పి కలగకుండా, అం శ్యంగానే అయినా నా ప్రకృతికి కూడా విరుద్ధం కాకుండా ఆమె పట్ల సామరస్యం ప్రకటించగలిగి నందుకు సంతృప్తిపడ్డాను. హిందూ ఆచార వ్యవహారాలని తార్కికంగా సమర్థించ గలిగేనని నన్ను నేను మెచ్చుకున్నాను. లోలోన నేను గుప్తే శ్వరం వెళ్ళడం 'లింగోద్భవ కాలంలో పరమేశ్వరుడు దర్శనం ఏక పోయినా జరిగితీరాలన్న ఉద్దేశంతో కాదు' అని నన్ను నేను మరోసారి జ్ఞాపకం చేసు కోక తప్పింది కాదు. ఏ కారణం చేత నయితేనేం, రామేశ్వర తీర్థానికి వెళ్ళవలసిన వ్యక్తి మరొకడు

జీవనోపాధి ★

శ్రీ మాణిక్యేశ్వర శర్మ

ఆమెలోనానుభూతికన్న ఏదో చిత్రమైనఉత్సాహం, వెతుక్కుంటున్నవస్తువు కనిపించినప్పుడు కనబడవే సంతృప్తి ద్యోతకమయ్యేయి. మనిషి కాలుజారి పడితే వచ్చే నవ్వులాంటి స్టాటిస్టిక్ ఇన్‌స్టింక్ట్ కింద జమకట్టేశాను. ఆమె మొఖంలో అప్రయ త్నంగాఅయినా తేలికగా వచ్చిన ఆ ప్రత్యేక మందహాసాన్ని, ఆమె కనబర్చిన నూతనోత్సాహాన్ని అసలు పోస్టాన్ని, ఆమె కనబర్చిన నూతనోత్సాహాన్ని అసలు 'పాపాత్ముడు' అన్నమాటకి అర్థం లేదనుకున్నా నా మీద దాని ప్రయోగం భరించటం కష్టం అని పించింది.. నేను చేసిన పాపాల్లాంటి వస్తువులని గురించి తలచుకోవటం ఓక్షణం ఆపేశాను. కోపం తెరలా మూసేసింది మనస్సుని, మరెలాంటి భావా లకీ దానిలో తావు లేదన్నట్టు. అయినా బాగా తమాయించుకొని,

"పాపాలు చెయ్యటానికి తగిన వయస్సు కాదనను కాని అంత మధనపడవలసిన నేవీ యింకా చెయ్యలేదనుకుంటా, మీరు మన్నిస్తే" అనేసేను.

"అర్రే అలా అంటా వేమి టయ్యా? ఇప్పు డిప్పుడేగా అన్నావు 'నేను మోస పోయేను' అనీ. మోస పోవడమన్నాదే — అది ఒకరకం తీవ్రమైన పాపాల్లో ఒకటని మన విద్వజ్జనులంటారు" అంది చాల నెమ్మదిగా. నాకు కోపం వచ్చినట్టు ఆమె కని పెట్టేసింది గ్రహించి కొంచెం సిగ్గుపడ్డాను. ఆమె ధోరణి మట్టుకు తను ముందు ఆడిన మాట లకు ఏ మాత్రము విచారం ప్రకటిస్తున్నట్టు లేదు; నా పొరపాటునే మందలిస్తూ శాంతంగా సరి దిద్దు తున్నట్టుంది.

మొత్తంమీద యీవిడ చాలా అసాధ్యురాల్లా ఉండే. ఇలాంటివన్నీ పాపాల్ కింద జమకడితే వీటి పరిహారానికి నిజంగా ఒక సట్టున ప్రపంచంలో ఉన్న పుణ్యక్షేత్రాలూ చాలవేమో అనుకున్నాను, వ్యంగంగా ఏమీ అనటానికి సభ్యతోకటి అడ్డొ చ్చింది; కాని ఉండబట్టక,

"మీరు యీబాపతు పాపాన్నే రామేశ్వరతీర్థం లో విడిచిపెట్టడానికి బయలుదేరలేదుకద"అన్నాను సాధ్యమయినంత సహజధోరణిలో.అంటూనే పాపం విషయమై ఆమెనోటనుండి వచ్చే అర్థం వినటా నికి కొంత ఉత్సాహాన్ననుభవించేనని ఒప్పుకోవాలి!

"ఇప్పటికి పోట్లుకున్నాడన్నమాట అసలువిష యాన్ని,నాలదీనంలోఉన్న ధనం పుత్ర,పౌత్రాలగా వృద్ధి పొంది తరతరాలకి ఉపయోగపడుతుం దంటే కాదనలేకపోయేను. దాని యోగ్యమైన భవిష్యత్తు గురించి చెప్పబడిన కలలు నిజమను కున్నాను. వస్తువులూ, నగలూ నగదురూపంలోకి వస్తే వాటికికూడా ఆపద్గతి ప్రాప్తిస్తుందని వాటికీ విధిగా రూపాంతరం తీసుకువచ్చేను.నీను ఇచ్చిన సొమ్ముయావత్తుకీ వృద్ధి యిచ్చే గారడి చేసినట్టు కంటపడింది. ఆయనెంతపడ్డీ కూడి పోయింది. అనాయాసంగా ఆరునెల్లకాలంలో ఎంతమొత్తంకూడింది అనిపించింది. తరువాతే అసలుకి ఎసరొచ్చిందని తెలిసింది. వడ్డీకూడ ఎందుకూ, మరి ఉత్త పాపపంట అని జమకట్ట దాన్నిప్రక్కకొని తిన్నగా రామేశ్వరం వెళుతున్నాడు. ఆ దురాశాపుట్టి సొమ్ము కర్పూరాత్రతో కడుక్కు పోగా ఒకసారి రామేశ్వరంలో యీశరీరం మునిగి వస్తే నిర్మలంగావుంటుంది మనస్సు" అని ఆమె వూరుకుంది చిన్నగా ఎప్పట్లానవ్వుతూ.

"ఒక్క మనిషి మాయవల్ల అంతపని జరి గిందంటారు వాతోనే నాలాగే ధనం నష్టపోయిన కొందరమ్మలక్కలు" అందామె ఏదో నిర్ధారణ చేసుకోలేకపోతున్నట్టు.

"ఒక్కమనిషిమీదుగా యింత బ్రహ్మాండ మైన పని సాధ్యమయిందంటే చాలా ఆశ్చర్యంగా ఉందే" అన్నాను ఆసక్తిగా.

"అంతా ఒక పేదముత్తైదువేనే అయిందం టారు. నేను బొత్తిగా నమ్మలేను. అసలావిడ గుండే నిరయ్యేదే యీపని ఎవరివల్లో జరిగిందని వినుంటే; అంతమందిని శోభపెట్టి ఆమె ముఖ పడాలని అనుకొనేమనిషిఅని ఊహించుకోగలరా నీమాత్రమేనా ఆవిడని తెలిసినవాళ్ళు? చూడటాలు.. ఈ ఉత్తరదిక్కున కొండలుదాటేక ఉండే వూరు తెలుసానీకు; గంధపుటడవులు చుట్టూరా ఉంటాయే"

"ఆ ఆ తెలియకేం,చాలాగొప్ప వూరవుతుందది రానురాను.కొద్దిదూరంలోనే ఉన్న జలపాతంనుంచి విద్యుచ్ఛక్తి తియ్యబోతున్నారు. కొన్నేళ్ళలో చాల వృద్ధిలోకి వస్తుందావూరు" అన్నాను ఉత్సాహంగా ఆమెకి అభయమిస్తున్నట్లు.

"అదే అదే ఆ వూరేమూది.దానిగురించి మరేం విన్నేదూ? ఆ వూరునుకాపాడుతూ ఒకదేవతుంది చాలా సత్యమైనది. ఆతల్లి ఏఆపదలూరాకుండా చల్లగా చూడబట్టే బతుక్కొస్తున్నామని అక్కడి ప్రజలంతా నమ్ముతారు, చదువుకున్నవాళ్ళూ, చదువురానివాళ్ళూ అందరూ" అని కొంచెంసేపా గింది తనుచెప్పే దైవాంశాన్ని నామనిషిబురో అర్థంచేసుకుంటికి పావకాశంయిస్తున్నదనిలా.

ఇదేదో దేవతల వ్యవహారం, పరిస్థితి మరీ అన్యాయమైన పిచ్చినమ్మకాలతోవలోకి వెళ్ళిపోతు న్నదని చిన్నసంకోచం నీడలా పెరిగిపోయింది మనస్సులో. కాని ఆమె గంభీరధోరణి, ఆవ్యక్తి మనోనిబ్బయం నామనోదార్ఢ్యాన్ని నడలించేస్తు న్నట్టున్నాయి. అలాంటి పరిస్థితుల్లో వూరికే మాట్లాడుకుంటూ వింటూకూర్చోవటం ఏం సుర్యాదగా వుండదనిపించి మధ్యమధ్య ఆమెను సమర్థిస్తూనో, సమర్థించలేకనో ఎలాగో మూడుముక్కలు చెప్పదలచుకున్నాను సాధ్యమై నంత స్పష్టభావంతో.

"అవునవును. అన్నిటికీ ప్రధానం నమ్మకం. తదేకంగా దేనిమీద మనస్సు లగ్నంచేసి ఆత్మ బలం వినియోగించి శ్రమిస్తామో ఆపని తప్పక సిద్ధిస్తుంది. ఒక నిరంతర విశ్వాత్మక శక్తిమీద దాన్ని దేవుడనండి, దేవతనండి, లేక రష్యాలోలాగ గురుతర ప్రజాశక్తి అనండి దేనిమీదో ఒకదాని మీద మానవాత్మ కేంద్రీకృతమై కృషి జరిగిం దంటే ఏదో గొప్ప ఉత్సాహం, ఉత్తేజం పుట్టు కొస్తాయి. దానివల్ల మహత్తర కార్యాలు సాధిం చొచ్చు" అని గబుక్కున ఆపేసి ఆమెను మాట లాడనివ్వడానికి యిష్టపడ్డాను.

"ఆ వూరిచుట్టూ ఉన్న కొండల్ని అడవుల్ని ప్రభుత్వంకన్న ముందే ఒక జీమూతంకూడా కనిపెట్టుకుంటూ వచ్చిందని చెప్పుకుంటారు. కొండలమీదా, అడవుల్లోనూ దానిచేతలకేవీ అడ్డు లేదేమోకాని చిత్రం ఎంతచేరువలోవున్నా ఆవూరిమీద దానిప్రభావం సామాన్యంగా కనిపిస్తు న్నట్టుండదు. అయినా తల్లిదేవతుండగా దాని ఆటలు సాగుతాయా? ఎలాంటిలాంటి పరిస్థితు ల్లోనైనా ప్రజలు నాలుగ్గింజలు కలిగి నిబ్బరంగా నెట్టుకొస్తున్నారంటే అది దేవతమహాత్మ్యమే అందా నికి సందేహమేమిటి? ఆజ్ఞానం ఉండద్దూ, వూరి ప్రజలంతా ఎల్లకాలమూ దేవతనే నమ్ముకొనివుంటే ఏఇబ్బందీ ఉండేదికాదుగదా. అందర్నీ చల్లగాచూసేది తల్లి మాఅమ్మే!"

ఆమాటలు వింటూంటే ఆమె నన్నొక పిచ్చి వాణ్ణి చేద్దామని సంకల్పించుకున్నట్లనిపించింది. నాకు తెలిసిన మాటల్లో జీమూతం పునిసిని నమ్మి ంచ లేననిపించి నవ్వుకున్నాను మనస్సులో. కొం చెం విసుగుపేసినా ఆమె కళ్ళల్లోని ఏదో అనిర్వచ నీయమైన ఆకర్షణ, ముఖంలో విరిసే సుస్నా ధ్యానం నన్ను బంధించేసేయి. పెంపితనం మటుకు చంపుకోలేక,

"ఆ జీమూతాన్ని ఆశ్రయించుకునే వాళ్ళూ ఉన్నారేవిటి కొంపతీసి ఆ కొండా వూళ్ళో?" అన్నాను ఆమె వివరణ ఏదైనా పిల్చి కబుళ్ళకి దారితీస్తుందేమో అన్న ఆశతో.

"బాగా చెప్పేవు నాయనా! నీకు చాలా ఆశ్చ ర్యంగా ఉంటోచ్చు ఆ జీమూతం సంగతి వింటే. విచిత్రంగా ఉందనుకున్నాను వ్యవహారం; చమత్కారంగావుందని ఒప్పుకున్నాను విషయానికే దన.

"అబ్బా! ఎవరుతలపెట్టేరో యింత అన్యా యాన్ని, మోసాన్ని" అని అన్నాను ప్రయత్నం మీద జాలికనపరుస్తూ. వ్యాపారస్థులదగ్గర పొమ్ముపుచ్చుకుని పెద్ద పెద్ద మొత్తాలు వడ్డీల కింద జమకడుతూ అసలు బాకీ బాకీలాగేడుంది అణగారిపోయిన చాలమంది సంగతులు మరిచిపో లేకపోవడంచేత వ్యాపారస్థులు ఎన్నడైనా యీవిష యాల్లో డబ్బు నష్టపోయేరనినింటే మనిషికి చూపవలసిన సానుభూతి చూపించటం కష్టం అనిపిస్తుంది.

దాని ప్రభావం మా వూరివాళ్ళకు తెలుసు. అది మావూరివరసలాల్లోచేసే భీభత్సం ఎలాంటిదో నీవు ఊహించుకోలేవేమో. అర్ధ రాత్రి నిశ్శబ్దంలో అది ఆనంద పారవశ్యంలో ఆడుతూ కేకలేస్తూ వుంటుందని మా వూళ్ళో చెప్పుకుంటారు. దాని దారుణం పనులెన్నో వినడంవేత దాని గురించి వినే మాకు భయమేకాని ఆశ్చర్యం లేదు. మా యింట్లో పనిచేసేవాడు బుద్ధుగాడు క్రరల కోసం వెళ్ళుతున్నవాడు అలా తోవలోనే మాయ మయ్యేడట. వాడికి కొంచెం దూరంలో వెనకనే నడుస్తూ వస్తున్న మరిద్దరు అప్పటికప్పుడే కన బడకపోగా కేకలేసేరట. జవాబు లేనేలేదట. అంత జమాజట్టీ లాంటివాళ్ళు వూళ్ళో కి పరుగెత్తు కొచ్చి పామ్ముసిల్లిపోయేరు. తరువాత అందులో బుద్ధుగాణ్ణి ఆ జీమూతం లాక్కుపోయింది చిత్రంగా అని. చడివప్పుడు లేకుండా ఎవరికీ కన బడకుండా నానాభయానకం చేస్తుందని వాళ్ల నమ్మకం. వూళ్ళోకొస్తే దిక్కేమిటని చాలామంది భయం! నాలాగే ధనం నష్టపోయిన అమ్మలక్కల అభిప్రాయం ఎలా వున్నా అంత ఘోరం జరి పించింది జీమూతమే అనడానికి వాకే సందే హమూ లేదు. ముత్తయిదువ ఎవరికైనా ముందెప్పుడైనా పోనీ తంబెడితేనా? ఆవిణ్ణి మొదణ్ణించీ తెలిసినవాళ్ళల్లా పూహించుకోనేరు అనలు. ఎంత నమ్మకంగా ఎంత సహకారంగా వుండేది అమ్మలక్కలతో! ఏం కళ్ల... వచ్చగా కలకల్లాడుతున్న మొహం మీద కుదురుగా పెద్ద బొట్టు పెట్టుకొని నిండు కుండలా అచ్చగా లక్ష్మీ దేవిలాగుండేది.యింట్లో కుండలు నిత్యమూ నిండు కుంటున్నా ఆవిడ ముఖంలో ఏదో పూహకందని సంతృప్తి జీవితంమీద కొండంత ఆసక్తి కని పించేది. ఆవిడకు ఎవరిండ్లల్లోనూ అడ్డు లేదనిపిం చేది. చిన్న పిల్లలదగ్గర్నుంచీ అందరూ ఎంత భక్తి శ్రద్ధలు చూపించేవారూ ఆ అసహాయు రాలికి! అమ్మలక్కలందరూ సహకార జీవితానికి పరోపకార బుద్ధికీ ఆవిడని ఆదర్శంగా చెప్పుకునే వారు . అందరిళ్ళలోనూ, తల్లో నాలికలా మనలు కొంటూ వాళ్ల ఆదరాభిమానాలూ మన్నలలతో బాటు పప్పులు, ఉప్పు, మెరవకాయలు, కూరగా యలు సహాయంగా పొందుతూ వెళ్ళేది. గంపెడు సంసారాన్ని మొగుణ్ణొకణ్ణి పోషించుకొచ్చేది అలాగ"అని గుక్కతిప్పుకొని కొంచెంసేపాగిందామె.

"మొగుడికేం జబ్బా" అని అడిగేను పురాణం చాలా శ్రద్ధగా వింటున్నవాడిలా.

"ఆ! తిని కూచోడమే అతని జబ్బు. ఏదో కాస్త ఇంగ్లీషుకూడా చదువుకున్నవాడే అంటారు కాని ఆదేం చదువో మరి తద్దినం కోజాతానికి తప్ప మరెందుకూ ఎవికిరాలేదతను. అందులోనూ ఏదైనా మంత్రోచ్చారణ తనవల్ల జరగవలసిందంటే వస్తుకుంటాడు. నేను ఎరిగినదగ్గర్నుంచీ అలాగే వున్నాడు నల్లగా పొట్టిగా ఆబోతు కోడిలా. ఆవిడే నిత్యజీవితానికి ఆసరమైనవన్నీ వీళ్ళె నంత వరకు అమర్చాలి సంసారానికి — గంపెడు సంసారాన్నంట గట్టడానికి మటుక్కు ఆవిడకు బాగా తోడు వడ్డాడా మొగుడు. వూళ్ళో పరి స్థితులు చోద్యంగా విషమించి పోయేయి. కలికాలం మూడు పాదాల మీద నడుస్తూన్నట్టే ఉంది" అని నిర్ణయించింది ఆమె.

మరీ దుర్భరంగా అంతు తెలియకుండా ఉందని పించింది. ఆమె చెప్పేది కాల ప్రమాణాలు లెక్కలుకట్టి ప్రపంచానికి వప్పచెప్పేదానిలా ఉంటే మరీనూ అనుకున్నాను. అయినా 'కలికాలం' అంటే ఎందుకంత బాధపడాలి ఏదో సాంకేతిక పదం కింద జమ కట్టుకో కూడదా అని ఎలాగో సమాధానపడి — పడక, ఆమె ధాటికోర్చుకో గలిగితేనా? —సమ్మదయాన్ని కాదనలేక,

"కరువు కాలం కాదూ, పాపం, మరీ అన్యా యమే ఆ యిల్లాలు గతి! ఉత్తమ సంసారి మీద జాలి కాక మరేం కలుగుతుంది." అన్నాను. కరుణ రసాన్నాస్వాదించి జీవించే జీవిగ.

"పినవయ్యా మరి కొసాకూ! కాల మహిమ కాకపోతే మరేమిటీ? సంగతులు యిప్పుడు తలుచు కుంటూంటే జీమూతం వూళ్ళోనే బస చేసిం దేమో అనిపిస్తున్నది!కాని ఆ వూళ్ళేవరూ పట్టిం చుకుంటే నాకి ఎవరి యాతనలు వాళ్లవి, ఎవరి పాడవలు వాళ్లవి. దేవత విశ్రాంతి తీసుకునే సమ యం అప్పుడే కావాలి! "ఇదే సమయం" అని జీమూతం మరీ కీకర స్వరూపం దాల్చింది. ముత్త యిదువ జీవిత పరిస్థితి చాలా క్లిష్టం అయిపో యింది రోజుకు రోజు. అమ్మలక్కలు మునుపటి ధారాళం చూపలేకపోయారు. రెండు మూడింతలు ప్రత్యుపకారం పొందందే వాళ్ల మాత్రం ఎప్పు డైనా యివ్వ గలిగేరేమేటి ఉప్పూ పప్పులూ. వాళ్లకు మట్టుకు లేవు సంసార బాధ్యతలూ, అధవా డబ్బుంటే పొరబోసుకుంటూరా ఎంత తెలివితక్కువవాళ యినా?

జీమూతం పలుకుబడి ప్రభావం వూళ్ళో మరీ హెచ్చిపోయి ముత్తయిదువ మాత్రం ఆ ఒత్తిడికి అతీతమైనదా? లోంగిపోయింది జీమూతం బాధ లకి. దాని భక్తురాలుగా మారిపోయింది. అమ్మ లక్కల దగ్గరున్న నమ్మకాన్నీ, పలుకుబడినీ పూర్తిగా వినియోగపరుచుకుంది. వాళ్ల నగలూ, నాణ్యాలూ కొమ్ముగేసి మంచి మంచి వడ్డీలు ఏర్పాటు చేస్తానంది. అవును ఎందరు వ్యవహార్త లిళ్లకు వెళుతుంది తనూ. కావలసిన వాళ్లతో మాట్లాడి అన్ని ఏర్పాట్లూ చేసేసింది ముత్త యిదువ. ఇంకేం కావాలి? అంతకన్న నమ్మకమైన విషయం యిందుకు ప్రపంచంలో అనిపించింది అమ్మలక్కలకి. "ముత్తయిదువకి ఎంత సహనం, ఎంత అభిమానం తమమీద" అనుకున్నారు. నిజంగా ఆవిడ తమపాలిట మహాలక్ష్మీఅని నమ్మేరు. నానాతంటాలూపడి కూడబెట్టుకున్న ధనానికీ వగలకీ చాలా ఆత్మీయమై వడ్డీకీ, ఆమోఘమైన వడ్డీరేటు వచ్చేయని తన్మయులైపోయేరు."ముత్త యిదువవల్ల కృతజ్ఞతను చూపించటమేకాక ఆవిడ బుణం జన్మలో తీర్చుకోగలమా" అను కున్నారు అమ్మలక్కలు. "నెలనెలా నిర్ణయం అయిన వడ్డీలు చెల్లించేసేది అమ్మలక్కలకి మహా లక్ష్మీ- అహా ముత్తయిదువ. ఆర్నెల్లు యిలా మహా లక్ష్మి, తత్సంబంధమైన కలలూ, విహారం చేశాయి యింటింట రాత్రి వగలూ వూళ్ళో మహాలక్ష్మి దర్శనం చేస్తూ అమ్మలక్కల కళ్ల మణిగి పోతున్నాయి. ముత్తయిదువ మట్టుకు చిత్రంగా మటుమాయమైంది వూళ్ళోంచి ఒకరోజున. పరి మహాలక్ష్మి మానవ స్వరూపమే మాయమయ్యాక మహాలక్ష్మి కలలకీ గాలోచ్చింది అమ్మలక్కల యిండ్లలో. మహాలక్ష్మి కలలు సింహాస్వప్నాలై కూర్చున్నాయి. సంచలనం బయలుదేరింది. "వడ్డీలూటా దేవుడెరుగనుం, అసలు కంటబడితే బతుకు జీవుడా" అనుకున్నారు కొందరమ్మలక్కలు. "ఆరవల్లో పగమైనా దక్కుతే అదే పదివేలు " అనుకున్నారు మరి కొందరు. మూడు, నాలుగు... అయిదు వెళ్లి యింది. ముత్తయిదువ జాడ్లేదు. ఎక్కడికో వెళ్లింది. ఎప్పుడే వస్తుంది అన్నారు ముత్తయిదువ మొగుడూ, పిల్లలూ. సొమ్ము గురించి ఆమె మొగుణ్ణి ప్రశ్నిసే ఏం ప్రయోజనమో వాళ్లకి తెలియదుకనకనా! అడక్కేం, అయినా మరే కందుకు పనికొచ్చేదేమిటి ఆ శిలా విగ్రహం—

ఇంక పిల్లల సంగతా. ప